



ఘనంగా సామల సూర్యప్రకాశ్
## జన్మదిన వేడుకలు

మృదుస్వభావి, స్నేహశీలి, వరంగల్ వాయిస్ న్యూస్ నెట్ వర్క్ ఇంచార్జి, సీనియర్ జర్నలిస్ట్ సామల సూర్యప్రకాశ్ జన్మదిన వేడుకలు గురువారం సాయంత్రం వరంగల్ వాయిస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పుట్టిన రోజు సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. అనంతరం వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, జర్నలిస్టులు గోలి రవి, సిద్దోజు రాకేశ్, పూజారి విజయ్‌లు కేక్‌ను తినిపించి శాలువా కప్పి ఆత్మీయ సత్కారం చేశారు.- **వరంగల్ వాయిస్, హనుమకొండ**


# వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 256 గురువారం | 18 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల రూ. 5




# సార్వత్రిక సంగ్రామం

**విడుదలైన లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్**

- ప్రారంభమైన నామినేషన్లు
- తొలి రోజు మూడు దాఖలు
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో త్రిముఖ పోటీ
- గెలుపే లక్ష్యంగా అడుగులు




తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ సహా.. మరో ఎనిమిది రాష్ట్రాల్లో పార్లమెంట్ ఎన్నికలకు గురువారం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏపీ, బిహార్‌లో అసెంబ్లీ స్థానాలకు కూడా ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించి అధికారం హస్తగతం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ.. పార్లమెంట్ ఎన్నికల్లో 14 స్థానాల్లో విజయం సాధించి సత్తా చాటాలని భావిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల శాతాన్ని పెంచుకున్న బీజేపీ లోక్‌సభ పోరులో గతంలో కంటే ఎక్కువ స్థానాలు సాధించాలన్న లక్ష్యంతో బరిలో దిగుతోంది. రాష్ట్రంలో ప్రతిపక్షానికి పరిమితమైన బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికలు జీవన్మరణ సమస్యగా మారాయి. పదేళ్లు అధికారంలో కొనసాగి.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించి తమకు తిరుగులేదన్న సంకేతాన్ని ఇవ్వాలని భావిస్తోంది. కాగా వరంగల్ పార్లమెంట్ స్థానానికి తొలిరోజు మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. - **వరంగల్ వాయిస్, వరంగల్**


వివరాలు 2లో..





2లో


# నేను లోకల్

- కావాలనే కొందరు అసత్య ప్రచారం
- బీజేపీని, అరూరిని పాతాళానికి తొక్కాలి
- మీ ఇంటి బిడ్డగా ఆశీర్వాదం కోరుతున్నా
- చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి
- కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య విజ్ఞప్తి




8 లో..


## భద్రకాళికి 'అరూరి' ప్రత్యేక పూజలు

ప్రచార రథాలకు శ్రీకారం



## బి ఫామ్ ఇచ్చిన కేసీఆర్

హైదరాబాద్ తెలంగాణ భవన్ లో గురువారం నిర్వహించిన సభలో బీఆర్ ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులకు బి ఫారంలను అందజేశారు. వరంగల్ పార్లమెంటుకు పోటీచేస్తున్న పార్టీ అభ్యర్థిగా డాక్టర్ సుధీర్ కుమార్ తోపాటు, మహబూబాబాద్ అభ్యర్థి మాలోతు కవితకు ఆయన బి ఫారం అందించి ఆశీర్వదించారు. పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా చాటి వేజేతలుగా తిరిగి రావాలని కేసీఆర్ కోరారు. - **వరంగల్ వాయిస్, వరంగల్**

# సార్వత్రిక శంఖారావం

**విడుదలైన లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్**

**ప్రారంభమైన నామినేషన్లు**

**ఫిర్యాదులకోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్**

**తొలి రోజు మూడు దాఖలు**

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో త్రిముఖ పోటీ**

**గెలుపే లక్ష్యంగా అడుగులు**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దేశంలో నాలుగో విడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. తెలంగాణ, ఏపీతోపాటు మరో ఎనిమిది రాష్ట్రాల్లో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజునుంచే నామినేషన్ల స్వీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ నెల 25 వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 26న నామినేషన్ల పరిశీలన, 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ, మే 13 పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేస్తోంది. ఎన్నికల్లో పోటీ చేసే ఎస్సీ అభ్యర్థులు రూ.12,500 సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించాల్సి ఉంటుంది. నామినేషన్ వేయడానికి అభ్యర్థితోపాటు మరో నలుగురికి మాత్రమే రిటర్నింగ్ కార్యాలయంలోకి వెళ్లేందుకు అనుమతి ఉంటుంది. నామినేషన్ వేయడానికి ముందే పోటీ చేసే అభ్యర్థి తన పేరు మీద ఏదేని జాతీయ బ్యాంకులో కొత్త ఖాతా తప్పనిసరిగా ఓపెన్ చేసి అందులోనే జమ, ఖర్చుల వివరాలు తెలియపర్చాల్సి ఉంటుంది. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే ఒక్కో అభ్యర్థి మొత్తం రూ. 95 లక్షలకు మించి ఖర్చు చేయరాదన్న నిబంధనను తప్పక పాటించాల్సి ఉంటుంది.

### తొలి రోజు మూడు నామినేషన్లు..

లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. వరంగల్ ఎస్సీ పార్లమెంట్ నియోజక వర్గానికి సంబంధించి ఆర్ఓ కార్యాలయాన్ని వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోనే ఏర్పాటు చేశారు. మొదటి రోజు మొత్తం మూడు నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. అలయెన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ (రిజిస్టర్డ్ పార్టీ) అభ్యర్థిగా అంబోజు బుద్దయ్య, ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిగెల శివ, పిరమిడ్ పార్టీ అఫ్ ఇండియా (రిజిస్టర్డ్ ఆన్ రేకగ్నైజ్డ్) పార్టీ అభ్యర్థినిగా తౌటపల్లి నర్మదా ఒక్కొ సెట్ చొప్పున నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. అభ్యర్థులనుంచి రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య నేరుగా నామినేషన్లను స్వీకరించారు.

### హనుమకొండ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్..

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సార్వత్రిక ఎన్నికలు-2024 సంబంధిత ఫిర్యాదుల కోసం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ తోపాటు టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1816 ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంబంధించిన ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేసిన ఈ టోల్ ఫ్రీ నెంబర్ 24 గంటలు పనిచేస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ ను జిల్లా ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సిక్తా పట్నాయక్ సూచించారు.

### త్రిముఖ పోటీ..

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెండు పార్లమెంట్లు స్థానాల్లో త్రిముఖ పోటీ నెలకొంది. అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు మరో జాతీయ పార్టీ భారతీయ జనతా పార్టీ హెూరాహెూరీ తలపడుతుండగా, రాష్ట్రంలో ప్రతిపక్షానికే పరిమితమైన బీఆర్ఎస్ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఆశించిన మేర సీట్లు సాధించి తమ సత్తా చాటుకునేందుకు ప్రయత్నిస్తోంది. దీంతో వరంగల్ ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గంతోపాటు మహబూబాబాద్ ఎస్టీ పార్లమెంట్ నియోజకవర్గంలో టగ్ ఆఫ్ వార్ నడుస్తోంది. ఎవరికి వారు విజయమే లక్ష్యంగా వ్యూహ రచన చేస్తున్నారు. ఎన్నికల్లో విజయం సాధించి తీరాలన్న పట్టుదలతో ముందుకు సాగుతున్నారు.





# నేను లోకల్

**కావాలనే కొందరు అసత్య ప్రచారం**

**బీజేపీని, అరూరిని పాతాళానికి తొక్కాలి**

**మీ ఇంటి బిడ్డగా ఆశీర్వాదం కోరుతున్నా**

**చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి**

**కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య విజ్ఞప్తి**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నేను లోకల్..నాన్ లోకల్ ఎవరో వర్దన్నపేట ప్రజలకు బాగా తెలుసు..నా సొంత ఊరుకి, నా సొంత ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కడం నా అదృష్టం అంటూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ప్రకటించారు. హనుమకొండ హంటర్ రోడ్డులోని డి-కన్వెన్షన్ హాల్లో గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధ్యక్షతన వర్దన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీతోపాటు అరూరి రమేష్ ను పార్లమెంట్ ఎన్నికల్లో పాతాళానికి తొక్కాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో అరూరి రమేష్ కు వర్ధన్నపేట ప్రజలు కొట్టిన దెబ్బ సరిపోలేదన్నారు. మళ్ళీ ఇప్పుడు కొట్టె దెబ్బతో ప్రజలంటేనే ఒనుకు పుట్టేలా చేయాలన్నారు. అరూరి రమేష్ లాంటి దొంగలకు అవకాశం ఇస్తే ఆగమైపోతామని హెచ్చరించారు. గుంట నక్క లాంటి ఇలాంటి నాయకులు మనకు అవసరమా అంటూ ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం గత 10 ఏళ్లలో చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఓడిపోతానన్న భయంతోనే అరూరి తనపు నాన్ లోకల్ అంటూ ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. మీ ఇంటి బిడ్డగా నేను మీ ఆశీర్వాదం కోరుతున్నాను. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నేను వర్దన్నపేట బిడ్డను.. కానీ ఎన్నడూ వర్దన్నపేట నుంచి పోటీ చేయలేదు. అయినప్పటికీ వర్ధన్నపేట అభివృద్ధిలో నా పాత్ర ఉంది. కొంత మంది వెదవలు కడియం కావ్య లోకల్ కాదుంటూ ప్రచారం చేస్తున్నారు. అరూరి రమేష్ కి చిన్న మెదడు చిట్లింది. అందుకే పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నాడంటూ విమర్శించారు. రాజకీయల్లోకి సేవ చెయడానికి రావాలి కానీ అరూరి మాత్రం వ్యాపారం చెయడానికి వచ్చాడంటూ ఆరోపించారు. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో చావు దెబ్బ తిన్నాడన్నారు. బీజేపీ మరో సారి అధికారంలోకి వస్తే దేశంలో లౌకిక వాదం లేకుండా చేస్తారన్నారు. బీజేపీ అరాచకాలను అడ్డుకోవాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలన్నారు. బీజేపీకి చెప్పుకోవడానికి ఏమి లేకనే కేవలం దేవుళ్ళ పేరు చెప్పుకొని పబ్బం గడుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కడియం కావ్యను గెలిపిస్తే నియోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు గోదావరి జలాలు అందించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, యశస్విని రెడ్డి, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ఎండి.రియాజ్, డీసీసీబీ మాజీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# లోన్ల పేరుతో మోసం

**నగలతో పరారైన మహిళ అరెస్ట్**

**70 గ్రాముల బంగారం, రూ.80వేల నగదు స్వాధీనం**



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌లో రోగులకు సహాయకులుగా ఉండే అమాయక మహిళలను టార్గెట్ చేసుకొని వారికి లోన్ల ద్వారా డబ్బులు ఇప్పిస్తానని నమ్మబలికి ఒంటి మీదున్న నగలను దోచుకుంటున్న మహిళతోపాటు ఆమెకు సహకరిస్తున్న మరొకరిని వరంగల్ సీసీఎస్, మట్టేవాడ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. వీరినుంచి 70.432 గ్రాముల బంగారంతోపాటు రూ.80వేల నగదు, నోకియా మొబైల్ ను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.6.60లక్షలు ఉంటుందని పోలీసులు వివరించారు. నిందితురాలు చుంచు స్వప్న అలియాస్ సానియా జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించడమే లక్ష్యంగా చేసుకొని ఎంజీఎం ఆసుపత్రికి వచ్చే రోగులకు సహాయకులుగా ఉండే వారిని టార్గెట్ గా చేసుకొని మోసాలకు పాల్పడేవారని పోలీసులు తెలిపారు. లోను ద్వారా డబ్బులు ఇప్పిస్తానని, అందుకు ఫొటోలు దిగాల్సి ఉంటుందని నమ్మించేవారు. ఫొటోలు దిగడానికి వెళ్లిన సమయంలో వారి ఒంటిపై బంగారం ఉన్నట్లయితే వారిని ప్రభుత్వం పేదవారిగా అంగీకరించదు..లోన్ రాదని చెప్పి వారి చేతనే బంగారం తీపించి ఫొటో దిగిన తర్వాత తిరిగి వారికి ఇస్తానని చెప్పి బంగారం అంతా తీసుకున్నాక ప్రభుత్వ స్కీంకు అప్లై చేయడానికి బాండ్ పేపర్ తీసుకువస్తానని చెప్పి ఉడాయించేదని పోలీసులు వివరించారు. అట్టి బంగారం అమ్ముకోవడం, కుదవ పెట్టడం లాంటిది చేసి తన అవసరాలను తీర్చుకుంటూ విలాసవంతంగా జీవనం కొనసాగిస్తుందన్నారు. ఆరు నెలల క్రితం చుంచు స్వప్న మొదటి భర్త ఫిరోజ్ వరంగల్ ఆటోనగర్ లోని కోట చెరువు వద్ద చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోగా అతని స్నేహితుడైన కాజా పాషను మూడు నెలల క్రితం పెళ్లి చేసుకొని ఇరువురము కలిసి ఉంటున్నారు. సీసీఎస్ సీఐ అంబయ్య, మట్టెవాడ సీఐ తుమ్మ గోపి, ఎస్సైలు, కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా పత్తి కుమార్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా పత్తి కుమార్ ను నియమితులయ్యారు. గ్రేటర్ వరంగల్ వర్ధన్నపేట నియోజకవర్గం14వ డివిజన్ ఏనుమాములలోని బాలాజీ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పత్తి కుమార్ పార్టీ కార్యకలాపాలలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. పార్టీకి సంబంధించిన ప్రతీ సమావేశానికి హాజరవుతూ కేవలం వర్ధన్నపేట నియోజకవర్గమే గాక, వరంగల్ జిల్లాలోని నగరాలు, గ్రామాల నాయకులతో కార్యకర్తలతో అనేక సందర్భాలలో సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నగరగారి ప్రీతం ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య బుధవారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా పత్తి కుమార్ ను నియమించారు.

## బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నాయకుల చేరిక



**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా చల్లా ధర్మారెడ్డి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మంగలపల్లి రాజయ్య, కుమారస్వామి, నగేష్, రమేష్ తదితులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చింతిరెడ్డి మధుసుదన్ రెడ్డి, నాయకులు ఆముదాలపల్లి అశోక్, పల్లెబోయిన రాజు, ఆలేటి రవీందర్, బుర్రి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ కుటుంబానికి 'స్నేహ హస్తం'

### రూ.13 వేల ఆర్థిక సహాయం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రభుత్వ ఉద్యోగం రాలేదని ఇటీవల ఆత్మహత్య చేసుకున్న గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన సారెకొక్కు అశోక్ కుటుంబానికి స్నేహ హస్తం గ్రూప్ సభ్యులు చేయూతనందించారు. ఈ మేరకు గురువారం స్నేహ హస్తం గ్రూప్ ప్రతినిధి ఎండీ రఫీ ఆధ్వర్యంలో మాజీ టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ చేతుల మీదగా అశోక్ సతీమణి లతకు రూ.13వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అడప మహేష్ మాట్లాడుతూ స్నేహ హస్తం వాట్సాప్ గ్రూప్ సభ్యులు అశోక్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని సహాయం అందించడం గొప్ప విషయం అన్నారు. యువత ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ హస్తం గ్రూప్ సభ్యులు జంగాలపల్లి రాజు, గణిపాక శివ, పిట్టల సంజీవ్, కొత్తపెల్లి సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వృద్ధుడి మృతి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మండలంలోని జాఫర్ గూడెం గ్రామంలో రైతు ఎదునూరు మల్లయ్య(70) వడదెబ్బకు గురై మరణించారు. ఈ నెల 17న వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా వడదెబ్బకు లోనై అస్వస్థతకు గురయ్యారు. వెంటనే జనగామ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా ప్రాథమిక వైద్యం అందిస్తున్న సమయంలోనే మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కొడుకులు, ఒక బిడ్డ ఉన్నారు. ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఉడుత రవి యాదవ్, హుస్సేన్, అక్కనపల్లి వెంకన్న, గట్టేశం, ఎడ్ల మల్లేష్‌లు శ్రద్దాంజలి ఘటించారు.

# పేరుకే జిమ్.. వసతులు నిల్..

### నిర్లక్ష్యంగా మున్సిపాలిటీ అధికారులు



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని అమరవీరుల మైదానంలో పరకాల పట్టణ ప్రజలకు ఉపయోగకరంగా ఉండేందుకు లక్షల లక్షల రూపాయలు వెచ్చించి అవుట్ డోర్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగింది. కానీ, అది ఏర్పాటు చేసిన కొన్ని నెలల వరకు సక్రమంగా పనిచేసి ఆ తరువాత నిరుపయోగంగా మారిపోయింది. అందులో ఒకటి కూడా పనిచేయడంల లేదు. దానికి సంబంధించిన మెటీరియల్ కూడా మాయమయ్యాయి. ఇంత జరిగినా దాన్ని పట్టించుకుని నాధుడే కరువయ్యాడు. దీంతో పాటు మినీ గార్డెన్ కూడా అక్కడ కనపడని



పరిస్థితుల్లో ఉంది. ప్రస్తుతం అక్కడ ఎడారిగా మారిపోయి పచ్చని చెట్లు లేకుండా పోయింది. వేసవి సెలవులు రావడంతో పిల్లలు, విద్యార్థులు ఆహ్లాదంగా గడిపేందుకు రావలసిన గార్డెన్ నేడు నిర్మానుష్యంగా మారడంతో పలువురు మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యమే పరకాల అమరవీరుల మైదానం నిర్లక్ష్యాన్ని గురవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోని ఓపెన్ జిమ్ తో పాటు గార్డెన్ ను అభివృద్ధి పరచాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



**వరంగల్ వాయిస్, రేగొండ :** మండల ప్రయాణికుల సౌకర్యార్థం గురువారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కార్యదర్శి పోశాల కుమారస్వామి గౌడ్, కారోబార్ ముస్కే రమేష్ లు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ స్టేషన్ ముఖ్య కూడలి బస్ స్టాప్ వద్ద ప్రయాణికుల రద్దీ నిత్యం ఎక్కువ ఉండడంతో వేసవిని పురస్కరించుకొని చలివేంద్రాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నందున ప్రయాణాలు చేసే ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. జూన్ వరకు ఎండలు తీవ్రంగా ఉంటున్నాయన్న నేపథ్యంలో ప్రయాణికులకు చలివేంద్రం ఎంతో ఉపయోగంగా ఉంటుందని కార్యదర్శి కుమార్ స్వామి గౌడ్ అన్నారు. నిత్యం ఇక్కడి నుంచి భూపాలపల్లి- కాళేశ్వరం, పరకాల- వరంగల్ వంటి పట్టణాలకు వెళ్లే ప్రయాణికుల దాహార్తి తీర్చుకునేందుకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో గ్రామపంచాయతీ సిబ్బంది చేత చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కుమారస్వామి గౌడ్ తో పాటు కారోబార్ రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు గూటోజు కిషన్ చారి, గ్రామ పంచాయతీ సిబ్బంది చిరంజీవి, రత్న మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** దైవచింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు గాదె మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ అన్నారు. గురువారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎంపీటీసీ సభ్యులు పేర్న ఉషా రవి దంపతుల ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులకు భిక్ష అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యువకులు మాల వేసుకోవడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాలయం కోసం నిధులు కేటాయిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కావటి ముత్యాలు యాదవ్, సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి, గౌడ సంఘం యువనేత కోళ్ల రాజు గౌడ్, కొల్పుల నాగరాజు, లెనిన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# 20న మోడల్ ఎప్ సెట్- నీట్ పరీక్ష

### ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 20న రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మోడల్ ఎప్ సెట్ – నీట్ పరీక్షను హనుమకొండ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ తెలిపారు. గురువారం కేడీసీ డిగ్రీ కళాశాలలో మోడల్ ఎప్ సెట్–నీట్ పరీక్షల పోస్టర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి మోడల్ ఇంజినీరింగ్, నీట్ ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఈ మోడల్ పరీక్షలు విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన తెలియజేస్తూ భయాన్ని పోగొడుతున్నామని అన్నారు. ప్రభుత్వం ఎప్ సెట్ – నీట్ ప్రవేశ పరీక్షల కోసం ప్రభుత్వ కళాశాలల్లో ఉచిత క్లాసులు నిర్వహించాలన్నారు. రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎప్ సెట్ – నీట్ ప్రవేశ పరీక్ష కోచింగ్ ఎత్తివేశారని, దీంతో విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో కోచింగ్ తీసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా ఉచిత కోచింగ్ ఏర్పాటు చేసి పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఎప్ సెట్, నీట్ కోచింగ్ అందుబాటులో తీసుకురావాలని కోరారు. ప్రైవేట్,



కార్పొరేట్ జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల వారు ఎప్ సెట్–నీట్ కోచింగ్ పేరుతో విద్యార్థుల వద్ద నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. కనీసం ఎక్కడ కూడా సరిపడ వసతి సౌకర్యం కల్పించడం లేదని, అనుమతి లేకుండా అనేక ప్రైవేట్ కళాశాలల్లో, కోచింగ్ సెంటర్లను నిర్వహిస్తున్నఅధికారులు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఈ నెల 20న నిర్వహించే మోడల్ ఎప్ సెట్, నీట్ పరీక్షను విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల చరణ్, జిల్లా నాయకులు అమరేందర్ రెడ్డి, జి.సుజాత, ఏ.అవినాష్, చిట్యాల రూపేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలన వైపే ప్రజల మొగ్గు

## బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్

**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** గ్రేటర్ వరంగల్ పరిధిలో గల హసన్ పర్తిలోని కేఎల్ఎన్ కన్వెన్షన్ హాల్ లో బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, ఎర్రగట్టు గుట్ట మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీని వీడి బీజేపీలోకి హసన్ పర్తి మండలంలోని పలు గ్రామాల నుంచి సుమారు 200 మందికి పైగా చేరారు. వీరికి వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ బీజేపీలో చేరేవారు త్యాగం చేస్తున్నట్టు లెక్క, త్యాగధనులకు స్వార్ధ పరులకు మధ్య పోటీ ఇది అని అన్నారు. కాంగ్రెస్ కి ఓటు వేస్తే దాని విలవ జీరో అని తెలిపారు. పేదవాళ్ల బ్రతుకులు మరింత బాగుపడాలంటే.. సుస్థిర పాలన కొనసాగాలంటే.. అందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయండి. నిండు మనసుతో నన్ను మోదీ ని ఆశీర్వదించండని కోరారు. పార్టీలో చేరిన వారిలో 66 వ డివిజన్ నాయకులు శిలం రాజేందర్, పిట్టల ముక్తిశ్వర్, గోనెల కుమారస్వామి, పెద్దమ్మ కోంరేల్లి, రమేష్ ముని పల్లి గ్రామం నుంచి అలుగు శ్రీధర్, ఉచిత రాజయ్య, ఉచిత రవి, భిక్షపతి, నాగారం గ్రామం నుంచి దేవునూరి హరీష్, వల్లాల వినయ్, కోలిపాక రేవంత్, వంశీ, వంగపహాడ్ నుంచి గోనెల శ్రీకాంత్,



శ్రీనివాస్, రవి, సుమన్ ముచ్చర్ల నుంచి శివ కుమార్, ప్రసాద్ సూదనపల్లి నుంచి ఆళ్ల రవీందర్, శంకర్, హసన్ పర్తి నుంచి శివకుమార్, రాజ్ కుమార్ తదితరులకు ఆరూరి రమేష్ పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షురాలు రావు పద్మ, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, పార్లమెంటరీ ప్రభారి మురళీధర్, కార్పొరేటర్లు అభినవ్ భాస్కర్, గురుమూర్తి, నాయకులు కుమారస్వామి, కేశవరెడ్డి, జడ్పీటీసీ సునీత, పాక్స్ చైర్మన్ రమేష్ గౌడ్, తిరుపతి, రాజేశ్వర్ రావు, రాంచంద్రారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో బారసాల



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో భేటి బచావో, భేటి పఢావో కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్స్ శ్రీదేవి, రోజా రాణి ఆధ్వర్యంలో బాలిక జన్మోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని కంఠాత్మకూర్ ప్రవీణ్ కుమార్ ప్రవలిక దంపతుల రెండవ కుమార్తెను ప్రత్యేకంగా అల్లంకరించిన ఉయ్యాలలో బారసాల కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా తల్లిదండ్రులకు, బిడ్డకు కొత్తబట్టలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భార్గవి, మహిళ సాధికారిత కేంద్రం అధికారి మానస, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## సివిల్ టాపర్ జయసింహారెడ్డిని అభినందించిన చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో సత్తా చాటి 103 ర్యాంక్ సాధించిన హనుమకొండ చెందిన రావుల జయసింహా రెడ్డికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హనుమకొండలోని భరతసింహా రెడ్డి నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందచేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట శుభాకాంక్షలు తెలిపిన వారిలో చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సూదాటి వేంకటేశ్వర రావు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీలో కుళ్లిపోయిన గుడ్లు



**వరంగల్ వాయిస్, పరకాల :** పిల్లలకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ కేంద్రాల్లో సరఫరా చేసే గుడ్లు కుళ్లిపోయి దుర్వాసన వస్తున్నాయి. అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలా జరుగుతుందని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ డిమాండ్ చేశారు. పరకాల పట్టణంలోని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అంగన్వాడీ సెంటర్లను గురువారం సందర్శించారు. పౌష్టికారం కోసం అందిస్తున్న గుడ్లు, కుళ్లిపోయాయి. సంపూర్ణ ఆరోగ్యం కోసం పౌష్టికాహారం అందిస్తున్నామని ప్రభుత్వం చెప్తుంటే దుర్వాసన, కుళ్లిపోయిన గుడ్లు తిని ఏ రకంగా ఆరోగ్యంగా ఉంటారని ప్రశ్నించారు. ఇవి తినడం వల్ల అనారోగ్యాలను బారిన పడుతున్నారని మండిపడ్డారు. పట్టణంలోనే ఇలాంటి సమస్య ఉంటే గ్రామాలలో పరిస్థితి ఏంటో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణ కరువైందని, కుళ్లి పోయిన గుడ్లు సరఫరా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ప్రశాంత్ డిమాండ్ చేశారు.

## హాస్పిటల్‌ను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బాలసముద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ విజేత స్కిన్ అండ్ ఎస్తెటిక్స్ హాస్పిటల్ ను గురువారం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యానికి మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. స్కిన్ కేర్ కు సంబంధించిన ఉపకరణాలను మంత్రి స్వయంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చినందుకు గాను హాస్పటల్ నిర్వాహకులు మంత్రి సురేఖకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దాతల సేవలు మరువలేనివి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ లక్ష్మీగణపతి సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రంలో ఐదవరోజు గురువారం గాకలకొండ రాంచందర్ మౌనిక, అబ్బాయి హన్షిత్ కుటుంబ సభ్యులు కలిసి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వంగరి రాంప్రసాద్, కోశాధికారి దుస్స కృష్ణ, గౌరవ సలహాదారులు బండారి రాజేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు బండారి లక్ష్మణ్, కోట నగేష్, వంగ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో స్కూల్ డే



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** రామ రాయిని బండ్ల గ్రామంలో అంగన్వాడీ స్కూల్ డే కార్యక్రమాన్ని అంగన్వాడీ సెంటర్ పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెక్టర్ సూపర్వైజర్ సరస్వతి హాజరై మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యను అభ్యసించడం జరుగుతుందన్నారు. దీని ద్వారా పిల్లలలో శారీరక, సామాజిక వ్యక్తిగత, మేధో వికాసం భాష అభివృద్ధి జరుగుతాయని తెలిపారు. చిన్నారులతో అంగన్వాడీ కార్యక్రమాల ప్రదర్శన చేయించడం జరిగింది. అనంతరం పిల్లల అభివృద్ధి పరిశీలన కార్డ్స్ ను తల్లులకి అందజేశారు. ఈ కార్యక్రమానికి తల్లులు, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

## కడియం కావ్యను గెలిపించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీ తో గెలిపించాలని యూత్ కాంగ్రెస్ నాయకులు కల్లూరి పవన్ కోరారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను ఎక్కువ మందిని గెలిపిస్తే రాష్ట్రానికి కావాల్సిన నిధులు, తెలంగాణ అభివృద్ధి గురించి మాట్లాడే వాళ్లు పార్లమెంట్ లో ఉంటే తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఒక మహిళకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కడియం కావ్య అనేక సంవత్సరాల నుంచి సామాజిక సేవ చేస్తున్నారని, అలాంటి వారిని గెలిపించుకుంటే వరంగల్ ను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి, కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ప్రజల కోసమే అగ్నిమాపక శాఖ సేవలు

### ఫైర్ ఆఫీసర్ ఎండీ అబ్దుల్ రహీం



**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రజల కోసమే అగ్నిమాపక శాఖ పనిచేస్తుందని, మా సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఫైర్ ఆఫీసర్ ఎండీ అబ్దుల్ రహీం అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం ములుగు శివారులోని కేంద్రంలోని లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీస్ (హెచ్ పీ గ్యాస్)లో వంటగ్యాస్ ద్వారా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు, అగ్ని ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి, అగ్నిమాపాక విన్యాసాలను ప్రదర్శించారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ములుగు అగ్నిమాపకేంద్రం సెల్ నెంబర్.87126 99210, 87126 99211 లేదా 101కి సమాచారం అందించాలన్నారు. అగ్ని ప్రమాదంలో ఎటువంటి వస్తువులు కాలుతున్నవో స్పష్టంగా తెలపాలన్నారు అగ్నిప్రమాదం జరిగినప్పుడు కంగారు పడకుండా అగ్ని ప్రమాదాన్ని నివారించాలని సూచించారు. అలాగే అగ్ని ప్రమాదంలో మరణించిన అగ్నిమాపక సిబ్బంది ఆత్మ శాంతించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.మహేశ్వర్ ఎల్ఎఫ్, టి.రమేష్ డీఓపీ, జే.సురేందర్, బి.ధన్ సింగ్ హెచ్ జీ, చంద్రప్రకాష్ రెడ్డి మేనేజర్, గ్యాస్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా మేకల సుమన్



**వరంగల్ వాయిస్, నడికూడ :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల బరిలో ధర్మ సమాజ్ పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నిన్న జరిగిన ఒక మీడియా ప్రకటనలో తెలియజేశారు. అందులో భాగంగా వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా నడికూడ మండలం కౌకొండ గ్రామానికి చెందిన మేకల సుమన్ ను డా. విశారదన్ మహరాజ్ ప్రకటించారు. తదనంతరం ధర్మ సమాజ్ పార్టీ బీ ఫామ్ అందజేశారు. ఈ ఎన్నికల్లో కోటానుకోట్ల డబ్బు ఉన్న బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ అగ్రకుల పార్టీల మీద బీసీ, ఎస్సీ, ఎస్టీ, 93శాతం ప్రజల తరుపున నిరుపేద కుటుంబంలో పుట్టిన మేకల సుమన్ నిలబడుతున్న శుభ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ నడికూడ మండల కమిటీ పక్షాన హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కన్వీనర్ కోడెపాక ప్రతాప్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో అణగారిన ప్రజలంతా ధర్మ సమాజ్ పార్టీ ఎన్నికల గుర్తు చెప్పుల గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు మంతేపురి తిరుపతి, ప్రవీణ్, బుస్స తిరుపతి,దినేష్, దొగ్గేల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ సర్వీస్ నిత్యాన్నదానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అన్నం కోసం ఎదురు చూసేవారు ఎక్కడ ఉంటే వారి వద్దకు ఆహారం దాతల సహాయంతో గురుదక్షిణ స్వచ్ఛంద సంస్థ ద్వారా మొబైల్ సర్వీస్ నిత్యాన్నదానం జరుగుతుందని నిర్వాహకులు ధనలక్ష్మి, శ్రీనివాస్ తెలిపారు. ప్రతీ రోజు రోడ్డు ఒక్క పూట భోజనానికి నోచుకోని స్థితిలో ఉండే అనాథలకు, అభాగ్యులు, వృద్ధులు, వికలాంగులు, అంధులు మానసిక స్థితి లోపించినవారు, కొందరు రోజువారీ కూలీలు, ప్రయాణికులు, బాటసారులకు భోజనం పెడుతున్నామని తెలిపారు. మీ కుటుంబంలో జరిగే పుట్టినరోజులు, పెళ్లిరోజు మీ కుటుంబంలో స్వర్గస్తులైన వారి జ్ఞాపకార్థాలు శుభకార్యాలను పురస్కరించుకొని 10 నుంచి 100 మంది వరకు భోజనం పెట్టుటకు తమవంతు సహాయం అందించి అన్నదాతలుగా భగవంతుని ఆశీస్సులు పొందగలరని వారు కోరుతున్నారు.

## ఊసరవెల్లిలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** తన స్వలాభం కోసం పార్టీలు మారే ఊసరవెల్లిలకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ నందం అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో రైతులు గోస పడుతున్నారని అన్నారు. నీళ్లు లేక పంట పొలాలు ఎండిపోతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిందని గుర్తు చేశారు. ఎంపీగా సుధీర్ కుమార్ గెలిస్తే పార్లమెంటులో కొట్లాడి ఉమ్మడి జిల్లాకు నిధులు తీసుకొస్తారని అన్నారు. రైతులను ఆదుకుంటారని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు తోడుదొంగలని ఎద్దేవా చేశారు. వారి స్వలాభం కోసం పార్టీలు మారి ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వార్డు కౌన్సిలర్



**వరంగల్ వాయిస్, మరిపెడ :** మరిపెడ మున్సిపాలిటీ 9వ వార్డ్ కౌన్సిలర్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డితో పాటు, సీనియర్ నాయకులు శ్రీపాల్ రెడ్డి, యువకులు, కార్యకర్తలు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచందర్ నాయక్ సమక్షంలో గురువారం చేరారు. వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి, కాలం రవీందర్ రెడ్డి, మరిపెడ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, అఫ్జల్, అజీజ్ పాషా, ఉప్పలయ్య ప్రజాపతి, అశోక్, ఉపేందర్, సోమయ్య, దుగుంట్ల వెంకన్న, వీరన్న, కృష్ణమూర్తి, లక్ష్మినారాయణ, యాకూబ్ పాషా, పాషా, షబ్బీర్, పులుసు ఉపేందర్, షేక్ మైనా పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి




**వరంగల్ వాయిస్, కేసముద్రం :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్- మిషన్ విద్య విజ్ఞాన్ ప్రాజెక్ట్ సేవలో భాగంగా, పాలిటెక్నిక్ పుస్తకాలు, ప్రేరణ, కెరీర్ గైడెన్స్, ఐఐటీ జేఈఈ ఎగ్జామ్ అవగాహన సదస్సు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన, డాక్టర్ అశోక్ పరికిపండ్ల ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు, ఎన్ఎఫ్ హెచ్ సీ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ ఇస్లావత్ సుమన్ అధ్వర్యంలో మిషన్ విద్య విజ్ఞాన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సుమన్ మాట్లాడుతూ విద్యా జీవితంలో పెట్టుకోవాల్సిన టార్గెట్స్ పైన శ్రద్ధ చూపడం విద్యార్థుల యుక్త వయస్సులో చాలా ముఖ్యమని, ఒక నిర్దిష్టమైన గమ్యాన్ని ఏర్పాటు చేసుకొని నిరంతరం ప్రయత్నం చేసినప్పుడే జీవితాన్ని అందంగా, ఆదర్శంగా మలుచుకోవచ్చన్నారు. ఉపాధ్యాయుల, తల్లితండ్రుల మాటలు విద్యార్థులు తప్పకుండా విని, పాటించాలని కోరారు. గమ్యాన్ని చేరుకోనే ప్రయత్నంలో ఎన్నో అవంతరాలు వస్తుంటాయని, అయినప్పటికి వాటిని ఎదుర్కున్నప్పుడే అవి అనుభవాలుగా మారి జీవితంలో గొప్ప విజయాలు సాధించడానికి వీలవుతుందని తెలిపారు. అలాగే ఐఐటీ జేఈఈ, జూనియర్ కాలేజీ, పాలిటెక్నిక్ పరీక్షల అవగాహన కల్పించారు. తమ ఫౌండేషన్ విద్యార్థులకు ఎప్పుడు చేయూతగా ఉంటుందని తెలిపారు. ఎప్పుడు ఎలాంటి సహకారం కావాలన్న తమ ఫౌండేషన్ నెంబర్ 78927 82387కి సంప్రదించవచ్చు అని తెలియజేశారు. నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ మరియు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థల ఫౌండేషన్ ముఖ్య సభ్యులైన డాక్టర్ అశోక్ పరికిపండ్ల, ముడావత్ మోహన్, తమ స్కూల్ విద్యార్థుల అభివృద్ధి కోసం భవిష్యత్తులో కూడా విడతల వారీగా ప్రోగ్రామ్స్ నిర్వహిస్తారని ప్రధానోపాధ్యాయుడు జగన్ మోహన్ రెడ్డి తెలియజేశారు. ప్రధానోపాధ్యాయుడు జగన్ మోహన్ రెడ్డి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, కృషి, పట్టుదలతో శ్రమించి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముడావత్ మోహన్, సీనియర్ రీసెర్చ్ ఇంజినీర్, ఎన్ఐటీ వరంగల్ పూర్వ విద్యార్థి సూచన మేరకు ఇచ్చిన పుస్తకాలను సద్వినియోగం చేసుకొని, అలాగే ప్రోగ్రాం కి వచ్చిన ఫౌండేషన్ సభ్యులు ఇచ్చిన గైడెన్స్ తో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకుడు



**వరంగల్ వాయిస్, ములుగు :** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో 16-మహబూబాబాద్ పార్లమెంటరీ పరిధిలోని అభ్యర్థుల, 109 ములుగు అసెంబ్లీ నియోజకవర్గం సెగ్మెంట్ ఎన్నికల ప్రచార ఖర్చులు పరిశీలించేందుకు ఎన్నికల కమిషన్ కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు రామ్ కుమార్ గోపాల్ జిల్లాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరీష్, ఐటీడీఏ పీఓ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిణి చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిణి పి. శ్రీజ ఎన్నికల వ్యయ పరిశీలకుడు రామ్ కుమార్ గోపాల్ ను మర్యాదపూర్వకంగా కలసి మేడారం సమ్మక్క సారలమ్మ ప్రతిమ మెమోంటో, పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటు చేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలైన్స్, వీడియో సర్వే లైన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలు వాటి పనితీరు తదితర అంశాలను కలెక్టర్, ఎస్పీ ఎన్నికల పరిశీలకుడికి వివరించారు. అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికలలో వ్యయ లెక్కింపునకు ఏర్పాటు చేసిన, కమిటీలు, బృందాలు ఇప్పటి వరకూ స్వాధీనం చేసుకున్న, అప్పగించిన నగదు, మద్యం తదితర వివరాలను ఎస్ఎస్ టీ, ఎఫ్ఎస్ టీ బృందాలతో వ్యయ పరిశీలకులు సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ, డిప్యూటీ డీఈఓ సీహెచ్ మహేందర్ జి, ఆర్డీఓ ఈఆర్ఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి సర్దార్ సింగ్, ఎక్సైజ్ అధికారులు లింగా చారి, సహాయ వ్యయ పర్యవేక్షకులు, అకౌంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మత్తు పదార్థాల నియంత్రణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ విద్యాసంస్థల సమీపంలో గంజాయి ఇతర మత్తు పదార్థాల నియంత్రణపై పటిష్టమైన నిఘాను ఉంచాలని, విద్యా సంస్థలలో మత్తు పదార్థాల నియంత్రణపై కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో గంజాయి, ఇతర మత్తు పదార్థాలను నియంత్రించడంలో చర్యలు చేపట్టాలన్నారు. మార్చి నెలలో గంజాయి 72 కిలోలను స్వాధీనం చేసుకున్నట్లు ఇందుకు సంబంధించి నాలుగు కేసులను నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఏ భారీ, డీఈవో డాక్టర్ అబ్దుల్ హై, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోపాల్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్‌ల వద్ద నిరంతరం పహారా ఉండాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్ వాయిస్, జనగామ :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన జనగామ పోలీస్ స్టేషన్ పరిధి ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మిక తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా సిపి చెక్ పోస్ట్ అధికారులు పోలీస్ భద్రత సిబ్బందితో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చెక్ పోస్టులు కీలకపాత్ర వ్యవహరిస్తాయని అన్నారు. అక్రమ మార్గంలో ఎటువంటి మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోభ పెట్టే వస్తువులను జిల్లాకు రాకుండా వివిధ శాఖల సమన్వయంతో 24 గంటల పర్యవేక్షణలో చెక్ పోస్టుల వద్ద తనిఖీలు చేపట్టాలని సీపీ సూచించారు. అనంతరం వాహన తనిఖీలు చేసిన వాహన నమోదు చేసిన రిజిస్టర్‌ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

**దేవరుప్పుల పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ..**

దేవరుప్పుల పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ తనిఖీల్లో భాగంగా ముందుగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారుల వివరాలతో పాటు పెండింగ్ కేసులు, స్టేషన్ పనితీరును పోలీస్ కమిషనర్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పాలకుర్తి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ మహేందర్ రెడ్డి , ఎస్ఐ చెన్న కేశవులును అడిగి తెలుసుకున్నారు.

# రైతు సమస్యలపై బీజేపీ మ్యానిఫెస్టో విఫలం




**వరంగల్ వాయిస్, జనగామ:** దేశ రైతాంగం ఎదుర్కొంటున్న కీలక సమస్యలను ప్రస్తావించడంలో బీజేపీ 2024 ఎన్నికల మ్యానిఫెస్టో విఫలమైందని ఏఐకేఎస్ ఏఐకేఎస్ తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ విమర్శించారు. ఈ సందర్భంగా పత్రిక ప్రకటన విడులచేసి మాట్లాడుతూ దేశంలోని యావత్తు రైతులు, వ్యవసాయ కార్మికులను బీజేపీ మేనిఫెస్టో ప్రత్యక్షంగా అవమానించిందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) అమలు, పంట సేకరణ, రైతు ఆత్మహత్యలు, రుణమాఫీ వంటి కీలకమైన అంశాలను మేనిఫెస్టో 2024లో ప్రస్తావించలేదని పేర్కొంది. నిజానికి 2014, 2019 మేనిఫెస్టోల్లో చేసిన పాత వాగ్దానాలనే తాజా మేనిఫెస్టోలో బీజేపీ చేసిందని, అంటే పాత హామీలను అమలు చేయలేదని బీజేపీ స్పష్టంగా అంగీకరించినట్లుయిందని ఏఐకేఎస్ తెలిపింది. దేశంలో తీవ్రంగా ఉన్న వ్యవసాయ సంక్షోభం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి బీజేపీ శాయశక్తులా కృషి చేసిందని తెలంగాణ రైతు సంఘం ఎద్దేవా చేసింది. ఎప్పటికప్పుడు ఎంఎస్పీని పెంచుతామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చినా పెరుగుతున్న ద్రవ్యోల్బణం, వ్యవసాయ వ్యయాలను బీజేపీ పరిగణనలోకి తీసుకోలేదని ఏఐకేఎస్ ఆరోపించింది. 2014 నుంచి 2022 వరకూ 1,00,474 మంది అన్నదాతలు, 3,12,214 మంది రోజువారీ వేతన కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, అయినా వీరి కుటుంబాలకు 2014 మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఎలాంటి రుణ మాఫీ కానీ, ఆర్థిక సాయం కానీ చేయలేదని ఏఐకేఎస్ విమర్శించింది. అయితే 2014-15 నుంచి 2022-23 వరకూ కార్పొరేట్ సంస్థలకు రూ. 14.55 లక్షల కోట్లను మోడీ ప్రభుత్వం రుణమాఫీ చేసిందని తెలంగాణ రైతు సంఘం గుర్తు చేసింది. 2024 బీజేపీ మేనిఫెస్టోను దేశంలోని రైతులు, వ్యవసాయ కార్మికులకు బహిరంగ సవాలుగా తెలంగాణ రైతు సంఘం అభివర్ణించింది. వ్యవసాయ సమస్యల నుంచి తప్పించుకున్న బీజేపీకి వ్యతిరేకంగా ప్రచారం చేసి పార్లమెంటు ఎన్నికలో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులకు గ్రామీణ ఓటర్లకు పార్లమెంటు ఎన్నికల్లో మోడీ, బీజేపీ చేర నుంచి రాజ్యాంగాన్ని, హక్కులను కాపాడుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో రాపర్తి సోమయ్య జిల్లా అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల సారయ్య, మిట్యా నాయక్, గండి అంజయ్య, భవాని, రామచొక్కం, శివ తదితరులు పాల్గొన్నారు.

## మృతిడి కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** మండలంలోని కొత్త కొండకు త్రిచక్ర సొసైటీ సభ్యుడు వరికెల రాములు బుధవారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న సోసైటీ గురువారం మృతుడి దహన సంస్కారాల నిమిత్తం రూ.10 వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడికి కుమారుడు, కూతురు, భార్య సునీత కలదు. బాధిత కుటుంబానికి ఆ భగవంతుడు మనో ధైర్యం కల్పించాలని త్రిచక్ర సొసైటీ, సోసైటీ గౌరవ అధ్యక్షుడు దాస్యం వినయ భాస్కర్ ఎల్లప్పుడూ అండగా, వెన్నుదన్నుగా నిలుస్తామని తెలిపారు. త్వరలోనే జీవిత బీమా పాలసీ డబ్బులను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో త్రిచక్ర సొసైటీ అధ్యక్షుడు ఇసంపెల్లి సంజీవ, ప్రధాన కార్యదర్శి మంద శ్రీధర్ రెడ్డి, కోశాధికారి చీకటి కుమార్, డైరెక్టర్స్ మడికొండ బాబు, పసునూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

## వన్నాల వెంకటరమణ ఇంటింటి ప్రచారం




**వరంగల్ వాయిస్, వరంగల్ :** కేంద్ర పార్టీ పిలుపు మేరకు 13వ డివిజన్ 34వ బూత్ లో బూత్ స్వశక్తికరణ అభ్యాన్ లో భాగంగా గురువారం డివిజన్ అధ్యక్షుడు జన్ను సుబ్రహ్మణ్యం అధ్యక్షతన బూత్ లో బీజేపీ నాయకులు పర్యటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ నాయకుడు డాక్టర్ వన్నాల వెంకటరమణ బూత్ లో పర్యటిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. కరోనా టీకాలు, ఉచిత రేషన్, మరుగుదొడ్లు, ముద్ర లోన్స్,విశ్వకర్మ యోజన, సీసీ రోడ్లు, స్మశాన వాటికలో, ఆయుష్మాన్ భారత్ వంటి వివిధ పథకాలు నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. అలాగే పథకాలు లబ్ధి పొందిన వారిని కలిసి మాట్లాడడం జరిగింది. మరొక్కసారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నరేంద్ర మోడీని గెలిపించాలని అలాగే వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు,లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన్నాలతో పాటు 13వ డివిజన్ అధ్యక్షుడు జన్ను సుబ్రహ్మణ్యం, 34వ బూత్ అధ్యక్షుడు ఎండీ.దస్తగిరి, జూలూరి వినయ్, మంద క్రాంతి, జన్ను నాగరాజు, కుమార్, అడ్డూరు క్రాంతి, అరుణ, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయిపై పోలీసుల కౌన్సిలింగ్



**వరంగల్ వాయిస్, కాటారం :** గంజాయిపై కాటారం పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. గంజాయి సేవిస్తున్నారన్న సమాచారం మేరకు కొంతమంది వ్యక్తులను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి డీఎస్పీ చాంబర్ లో డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు. గంజాయి సేవించినా, కొనుగోలు చేసినా, రవాణా చేసినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ఘాటుగా హెచ్చరించారు. గంజాయికి సంబంధించిన సమాచారం పోలీసులకు అందించాలని ప్రజలకు సూచించారు. వివరాలు అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని 100 నెంబర్ కు కాల్ చేసి వివరాలు తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో కాటారం సీఐ నాగార్జున రావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం క్షేత్ర స్థాయి పరిశీలన క్రమంలో నగరంలో స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా వరద నివారణ నిమిత్తం పోతన నగర్ ప్రాంతంలో చేపట్టి కొనసాగుతున్న పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పనులలో వేగం పెంచాలని అధికారుల ను ఆదేశించారు. అజర హాస్పిటల్ ప్రాంతంలో నిర్మిస్తున్న కల్వర్టు పనులను పరిశీలించి స్లాబ్ పనులు పూర్తైనందున ర్యాంపు, సైడ్ వాల్స్ నిర్మించాలన్నారు. అలంకార్ వద్ద పూర్తైన జంక్షన్ పనులను కమిషనర్ పరిశీలించారు. టీటీడీ జంక్షన్ ఏర్పాటు పూర్తయినందున బ్యూటిఫికేషన్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. నయీంనగర్ బ్రిడ్జి వద్ద కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి బల్దియాచే కొనసాగించ బడుతున్న పైప్ లైన్ షిఫ్టింగ్ పనులను, ఆర్ అండ్ బీ వారిచే చేపట్టబడిన బ్రిడ్జి తొలగింపు (కూల్చివేత) పనులను, నయీంనగర్ నుంచి ప్రెసిడెన్సీ స్కూల్ వరకు నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను కమిషనర్ పరిశీలించారు. అదేవిధంగా రాజాజీ నగర్ వద్ద పాత కల్వర్టు స్థానం లో నూతనం గా నిర్మించ తలపెట్టిన కల్వర్టు పనులను వెంటనే ప్రారంభించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. జవహర్ నగర్ లో అప్రోచింగ్ పనులు రిటెయింగ్ వాల్స్ ర్యాంప్స్ పనులను వెంటనే పూర్తి అయ్యేలా చూడాలన్నారు. వడ్డేపల్లి జంక్షన్‌లో సుందరీకరణ పనులు కొనసాగుతున్నందున అట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఫాతిమా జంక్షన్ వద్ద నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తయినందున బ్యూటీఫికేషన్ పనులు పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సిటీ ప్లానర్ వెంకన్న, ఈఈలు రాజయ్య, సంజయ్ కుమార్, టీపీఎస్ బషీర్, ఏఈలు హరికుమార్, విజయ లక్ష్మి , స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ప్రజాస్వామ్యం, లౌకిక వాదం గెలుపు చారిత్రాత్మక అవసరం



**వరంగల్ వాయిస్, జనగాం :** మేధావులు, విద్యావంతులు, దేశాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, దేశం విచ్ఛిన్నం కాకుండా ఉండాలంటే, లౌకిక వాదాన్ని గెలిపించేలా కృషి చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జనగాంలోని విజయ ఫంక్షన్ హాల్ లో సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి, ప్రేమ సేవా సదన్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా అధ్యక్షతన జరిగిన సమాచార హక్కు చట్టం అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహాత్మాగాంధీ కలలు కన్న కలలను సాకారం చేసే ప్రధానిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఐదు జాతీయ గ్యారెంటీ పథకాల్లో పేద మహిళలకు, రైతులకు, యువకులకు, శ్రామికులకు, విభిన్న కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. సమాచార హక్కు చట్టం ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి జీవోను అందరికి ఆన్ లైన్ విధానంలో అందుబాటులో ఉండేలా, ఆన్ లైన్ విధానంలో ఆర్టీఐ దరఖాస్తుల స్వీకరిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఆయన





అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎర్రమాద కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండాలంటే, ఆర్టీఐ కార్యకర్తలు కీలకమని, త్వరలోనే అన్ని నియోజకవర్గాల్లో ఆర్టీఐ కార్యకర్తలతో భారీ సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మాజీ ఇంజినీరింగ్ ఇన్ చీఫ్, పంచాయతీ రాజ్ ఎంఏ కరీం మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిన తర్వాత అధికారుల్లో అవినీతి తగ్గిగిందని, చట్టం అమలుకు ప్రతి ఒక్కరూ కృషి చేసి ,పారదర్శకతకు తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ కన్నా పరశురాములు, అడ్వకేట్ ఎ.ఉమాపతి, రిటైర్డ్ తహసీల్దార్ బాగిర్తి వెంకటేశ్వర్లు, నీలం స్వామి, రెహమాన్, సదా నందరావు, సమాచార హక్కు వికాస సమితి జిల్లా, మండల అధ్యక్షులు నీలం రవి, నీల గోపాల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు సాదుల పూర్ణచందర్, చౌడే మహేందర్, శ్రీరామ్ మల్లేశం, మహమ్మద్ గౌస్, పోతు గంటి సంపత్, చింతకింది వెంకటేశ్వర్లు, బాబు, కుడుదుల యాదగిరి, శ్రీనివాస్, నాగరాజు, శ్రీకాంత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నామినేషన్ సందర్భంగా సాయంత్రం 4 గంటలకు జరగబోయే జన జాతర భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా రేవంత్ రెడ్డి రానున్న సందర్బంగా గురువారం సభ ఏర్పాట్లనురాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ , మహబూబాబాద్ శాసనసభ్యుడు డాక్టర్ భూక్యా మురళి నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చంద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# జై హనుమాన్ ఫస్ట్‌లుక్

టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ 'హనుమాన్'. తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి వరల్డ్‌వైడ్‌గా రూ.250 కోట్లుకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇదిలావుంటే ఈ సినిమా ముగింపులో సీక్వెల్ ఉంటుందని ప్రశాంత్ వర్మ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను ఇచ్చాడు ప్రశాంత్ వర్మ. శ్రీ రామ నవమి సందర్భంగా 'హనుమాన్' సీక్వెల్ 'జై హనుమాన్' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను పంచుకున్నాడు. ఇక ఈ పోస్టర్‌లో రాముడి చేతిలో హనుమంతుడు చేయి వేసినట్లు పోస్టర్ కనిపిస్తుంది. ఈ పోస్టర్‌పై ఈ పవిత్రమైన రామనవమి సందర్భంగా ఆ శ్రీరాముని ఆశీస్సులతో ఇదే నా ప్రమాణం.. జై హనుమాన్ తో ప్రపంచ ప్రేక్షకులకి ఒక మునుపెన్నడూ లేని అనుభూతిని అందిస్తానని లైఫ్ టైం లో సెలెబ్రేట్ చేసుకునే సినిమాగా తీర్చిదిద్దుతానని అంటూ ప్రశాంత్ రాసుకొచ్చాడు. ఇక ఈ చిత్రం 'రాముడికి హనుమంతుడు ఇచ్చిన మాట ఏమిటి?' అన్న స్టోరీతో రానుంది. ఇక ఈ పోస్టర్ చూసిన ఆడియన్స్ థ్రిల్‌గా ఫీలవుతున్నారు. ఈ సినిమాను 2025 విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

## డిసెంబర్ 20ని లాక్ చేసిన
# రాబిన్ హుడ్

టాలీవుడ్ హీరో నితిన్ వెంకీ కుడుముల కాంబోలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్ భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా మంచి ఆదరణ లభించింది. అయితే నేడు శ్రీరామ నవమి సందర్భంగా మూవీ నుంచి విడదల తేదీ అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ సినిమాను వరల్డ్ వైడ్‌గా డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుపుతూ.. కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇక ఈ సినిమాలో రాశీఖన్నాను నాయికగా ఖరారు చేసినట్లు సమాచారం. గతంలో ఈ జంట 'శ్రీనివాస కల్యాణం' చిత్రంలో నటించారు. సుదీర్ఘ విరామం తర్వాత మరోసారి ఈ జోడీ వెండితెరపై సందడి చేయడానికి సిద్ధమవుతున్నది. మరోవైపు ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్ కీలకపాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. నితిన్‌కు ఉన్న పాన్ ఇండియా మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని సంజయ్‌దత్ ఈ సినిమాకు తీసుకున్నట్లు టాక్ నడుస్తుంది.








## ప్రభాస్ మూవీలో
# నిధి అగర్వాల్

'రాజాసాబ్' కోసం మళ్లీ రంగంలోకి దిగుతున్నారు కథానాయకుడు ప్రభాస్. మారుతి దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ నిర్మిస్తోంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ది కుమార్ కథానాయికలు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా ఇటీవల హైదరాబాద్‌లో కొత్త షెడ్యూల్‌ని ప్రారంభించుకోగా.. తాజాగా నిధి అగర్వాల్ సెట్లోకి అడుగు పెట్టింది. ఈ వారంలోనే ప్రభాస్ కూడా సెట్లోకి రానున్నారని సమాచారం. ఈ షెడ్యూల్‌లో భాగంగా వీళ్లిద్దరిపై కీలక సన్నివేశాలతో పాటు ఓ పాటను చిత్రీకరించనున్నట్లు తెలిసింది. హారర్ కామెడీ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో విజువల్ ఎఫెక్ట్స్‌కు ఎంతో ప్రాధాన్యముందట. దీన్ని వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



# బ్లూ జీన్స్ షర్ట్ ధరించి బటన్స్ వదిలేసి

## కృతిసనన్ అందాల ఆరబోత

కృతిసనన్ ప్రస్తుతం బాలీవుడ్‌ను ఏలుతున్న కథానాయిక. ఇటీవల ఆదిపురుష్ సినిమాలో ప్రభాస్‌తో కలిసి సీతగా నటించింది. వన్ నేనొక్కడినే సినిమాలో మహేశ్‌బాబు సరసన కథనాయికగా చేసి వెలుగులోకి వచ్చిన ఈ భామ ఆ తర్వాత బాలీవుడ్‌లో చేతినిండా చిత్రాలతో దూసుకుపోతుంది. ఇప్పటివరకు పాతికపైనే సినిమాలు చేసిందంటే అమ్మడి స్పీడు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పైగా ఈ చిత్రాలలో మ్యాగ్జిమం అన్ని బడా హీరోల సినిమాలు కావడం విశేషం. లేడీ ఓరియంటెడ్ అయినా గ్లామర్ సినిమాలైనా ఫస్ట్ ఛాయిస్ కృతిసనన్‌గా మారింది. తాజాగా క్రూ అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని దక్కించుకున్న ఈ సుందరి కాస్త విరామం దొరకడంతో మ్యాగ్జిన్‌లకు ఫొటోషూట్లు చేస్తూ బిజీగా ఉంటోంది. ఈక్రమంలో ఎల్లే అనే మ్యాగ్జిన్ కోసం చేసిన ఫొటోషూట్ బాగా వైరల్ అవుతోంది. కృతిసనన్ వంటిపై భాగంలో బ్లూ జీన్స్ షర్ట్ ధరించి బటన్స్ వదిలేసి దిగిన ఈ ఫొటోలు సోషల మీడియాలోపెద్ద దుమారమే రేపుతున్నాయి.

# హుషార్‌గా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

## నారాయణ స్కూల్‌లో ఉప్పొంగిన ఉత్సాహం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ నక్కలగుట్టలోని నారాయణ స్కూల్‌లో గురువారం హుషారుగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగరంలోని చిన్నపిల్లల వైద్య నిపుణుడు శ్రీరాంరెడ్డి, డీజీఎం మహ్మద్ సిరాజ్ రిజ్వాన హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం కార్యక్రమాలను ప్రారంభించారు. ముందుగా ప్రీ ప్రైమరీ నుంచి పీపీ-2 కు చెందిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్‌లను అతిథుల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వైద్యుడు శ్రీరాంరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఏ చిన్న జబ్బు చేసిన మందులను అధికంగా వాడొద్దన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడం ద్వారా రోగాల బారిన పడకుండా ఉంటారన్నారు. వారు మారం చేసినా సర్ది చెప్పి ఇంటి వంటలనే అందించేలా చూడాలన్నారు. అదేవిధంగా ప్రతీ సీజన్‌లో లభించే పండ్లను, పళ్ల రసాలను సేవించేలా చూడాలన్నారు. వారు డీ హైడ్రేషన్‌కు లోనుకాకుండా గమనిస్తుండాలన్నారు. ఈ విధంగా చేస్తే వారు చదువులోను శారీరక, మానసిక ఎదుగుదలలో విప్లవాత్మక మర్పు వస్తుందన్నారు. అదే విధంగా డీజీఎం రిజ్వాన మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నామని అన్నారు. తాము ప్రతీ ఒక్క పర్వదినాన్ని నిర్వహించి విద్యార్థులకు వివరిస్తూ వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా తమ కరికులంలో పొందుపరిచామన్నారు. దీంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను వారు సమానంగా గుర్తించే విధంగా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. విద్యార్థులకు ఇంటికి పాఠశాలకు తేడా లేకుండా చూస్తు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా తమ ఉపాధ్యాయ బృందం నిరంతరం పర్యవేక్షిసుందన్నారు. అనంతరం చిన్నారులతోపాటు వారి తల్లులు, ఉపాధ్యాయినులు నృత్యాలను చేశారు. ఇవి చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్, వైస్ ప్రిన్సిపాల్ కరుణశ్రీ కోఆర్డినేటర్ శిరీష, ఉపాధ్యాయినులు, సరితాదేవి, కావేరి, నాగరాజు, మధు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# బలరాం నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

### బహిరంగ సభను జయప్రదం చేయాలి

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**వరంగల్ వాయిస్, మరిపెడ :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరగ బోయే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘం ఫంక్షన్ హాలులో జరిగిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 19న మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొంటారన్నారు. అనంతరం లక్ష మందితో భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. కావున మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలపించాలన్నారు. అనంతరం భారీగా కాంగ్రెస్ పార్టీలో మైనార్టీ నాయకులు, పలువురు కార్యకర్తలు చేరారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్, రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యూగేందర్ రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు రఘువీరారెడ్డి, తాజుద్దీన్, రవీందర్ రెడ్డి, అప్జల్, రాంలాల్, అంబారిష, అశోక్, వీరభద్రం, జగదీష్, బట్టు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు ప్రోత్సాహం

## బీజేపీ వరంగల్ జిల్లా నాయకులు డాక్టర్ వన్నల వెంకట రమణ

**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** భారతీయ జనతా పార్టీ కళాకారులకు అండగా నిలుస్తోందని బీజేపీ వరంగల్ జిల్లా నాయకులు డాక్టర్ వన్నల వెంకట రమణ అన్నారు. శ్రీ రామ నవమి వేడుకలు సందర్భంగా నాటకాల ప్రదర్శనకు డాక్టర్ వన్నాల వెంకట రమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ రామ నవమి సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని వరంగల్ జిల్లా నాయకులు డాక్టర్ వన్నల వెంకట రమణ స్వగ్రామం ఇళ్ళంద గ్రామంలో నాటకాల ప్రదర్శనలు నిర్వహించారు. నాటకాల ప్రదర్శనల చివరి రోజు సందర్భంగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం కళాకారులకు, కమిటీ సభ్యులకు, మహిళలను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల మాట్లాడుతూ శ్రీ రామ నవమి ఎంతో ప్రత్యేకత ఉందని, అయోధ్య శ్రీ రామ మందిరం వివాదం పరిష్కారం అయినా తర్వాత అయోధ్యలో శ్రీ రామ్ లాలా ప్రతిష్టించిన తర్వాత మొదటి శ్రీరామ నవమి అని, సుమారుగా 550 సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా ఉన్న సమస్యను, అన్ని మతాలను, భారత జాతిని ఒకే తాటి మీదికి తీసుకువచ్చి అయోధ్య రామ మందిరం నిర్మించారు. ప్రపంచం మొత్తం భారత దేశం వైపు చూసేలా చేసిన ఘనత మన భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ దేనని కొనియాడారు. అంతరించిపోతున్న నాటకాల కళాకారులను ప్రోత్సహిస్తూ, మన సంస్కృతిని, సంప్రదాయాన్ని బ్రతికించాలని.. ఈ ఆధునిక ప్రపంచంలో నాటకాల ప్రదర్శనలు ప్రోత్సహిస్తూ, స్వగ్రామం అయినా ఇల్లాంద గ్రామంలో నిర్వహించడం ఎంతో తృప్తిని ఇచ్చిందన్నారు. మునుముందు కూడా ఇలాంటి కార్యక్రమాలకు వాక్ ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈగ మల్లేశం, మాజి సర్పంచ్ కుమార స్వామి, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆర్ ఎస్ ఎస్ నాయకులు పోషల సత్యనారాయణ దంపతులను సన్మానించి లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ ప్రశంస పత్రాన్ని అందజేశారు. వారు జన్ సంఘ్ లో 1970 నుంచి సేవలు అందిస్తున్నారని కొనియాడారు.















# భద్రకాళికి 'అరూరి' ప్రత్యేక పూజలు

## ప్రచార రథాలకు శ్రీకారం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** గ్రేటర్ వరంగల్ లో ప్రసిద్ధి గాంచిన భద్రకాళి అమ్మవారిని వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రచార రథాలకు అర్చకులతో వాహన పూజలు చేసి రథాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షురాలు రావు పద్మ, బీజేపీ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మార్తినేని ధర్మరావు, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండెటి శ్రీధర్, వరంగల్ తూర్పు ఇంచార్జీ ప్రదీప్ రావు, మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి, పార్లమెంటరీ ప్రబారి మురళీధర్, పార్లమెంట్ కన్వీనర్ కుమారస్వామి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిశిదర్ రెడ్డి, జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో భారీ చేరికలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారతీయ జనతా పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గం జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ సమక్షంలో పలువురు స్వచ్ఛందంగా బీజేపీ చేరారు. 39వ డివిజన్ అధ్యక్షులు బోరిగం నాగరాజు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ నేను మోదీ కుటుంబ సభ్యుడినే అని ప్రతి ఒక్కరు భావిస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ విజయంలో మనవంతు కృషి చేయాలని కోరారు. యువకులు పార్టీలో చేరగా, వారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించి వరంగల్ లో బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపుకు కృషి చేయాలని వారికి సూచించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com